# టక్..టక్...

అర్ధరాత్రి

పన్నెండు కావడానికి యింకా పది నిమిషాల వ్యవధి వుంది. రైలు పెద్ద కుదుపుతో ఆగేసరికి దివాకరం ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు. బయటంతా చీకటి, అంతా అడవి ప్రాంతం. దూరంగా ఎక్కడో మిణుకు మిణుకుమంటూ గుడ్డి వెలుతురులో తండా లాంటి ప్రదేశం కనిపించింది. బహుశ ఆ తండాలోని మనుషులే చెయిన్‌లాగి రైలు ఆపినట్టున్నారు. ఇది అక్కడ మామూలే. ఉదయమే మెయిల్‌లో పక్క వూరికెళ్ళి కాయకూరలు, కట్టెలు అమ్ముకొని రాత్రి బండికి వస్తారు. ఇక్కడ స్టేషన్ లేకపోవడంవల్ల చెయిన్ లాగుతారు. మరో అయిదుకిలోమీటర్లు వెళ్తే వల్లకాడు స్టేషనొస్తుంది.

వల్లకాడు పేరు గమ్మత్తుగా వుంది కదూ? నిద్ర రాని ప్రయాణీకుడు పక్కన నిద్రపోతున్న మరో ప్రయాణీకుడ్ని లేపి మరీ అడిగాడు. అతను కళ్ళు నలుముకొని నిద్ర చెడగొట్టిన అతని వైపు సీరియస్‌గా చూసి, మళ్ళీ ముసుగుతన్ని పడుకున్నాడు. వాళ్ళిద్దర్నీ చూస్తుంటే నవ్వొచ్చింది దివాకరానికి.

'మీరు వల్లకాడు వరకు వెళ్తున్నారా'? అడిగాడా ప్రయాణీకుడు దివాకరాన్ని.

'అవును.... మీకెలా తెలుసు'? దివాకర్ అడిగాడు. 'పన్నెండు గంటలకు వల్లకాడు'లో రైలు ఆగుతుంది. మామూలుగా అయితే అందరూ నిద్రపోతారీ సమయంలో. అక్కడ దిగే వాళ్లే స్టేషన్ దాటుతుందేమోనన్న భయంతో మెలుకువగా వుంటారు. తన ఎనాలిసిస్ కరెక్టేనా? అన్నట్టు చూశాడు అతడు దివాకరం వైపు.

అవునన్నట్టు తలూపి చెప్పాడు దివాకరం. అక్కడ మాకు పొలాలున్నాయి. పదిహేనేళ్ళుగా ఎవ్వరూ వెళ్ళలేదు. కోర్టు కేసుల్లో యిరుక్కుపోయి, ఈ మధ్యే మాకు ఫేవర్‌గా తీర్పు వచ్చింది. ఏదో ఓ ధరకు అమ్మేద్దామని నిర్ణయించుకున్నాను. అది సెటిల్ చేయడానికే వెళ్తున్నాను.

'అక్కడ ఎవరైనా భూములు కొంటారా? ఎకరం వెయ్యికి కూడా కొనడం లేదు. మా బామ్మర్ది పదేళ్ళ క్రిందటే ఆ ఊరి నుంచి తెగనమ్ముకొని వచ్చేశాడు' చెప్పాడు ఆ ప్రయాణీకుడు.

"అదేం"?

"మీకు పూర్తిగా తెలియనట్టుంది. ఆ ఊరికి వెళ్లాలంటే బస్సులు లేవు. 'వల్లకాడు' స్టేషన్‌లో దిగి నాలుగు కిలోమీటర్లు నడవాలా? స్టేషన్ నుంచి 'వల్లకాడు'కు వెళ్ళాలంటే స్మశానం, అడవి దాటాలా? పగటిపూటే దయ్యాలు తిరుగుతాయంటారు. పొద్దునో రైలు, రాత్రికో రైలు. అంతా సైకిళ్ళమీద ఆధారపడాల్సిందే, లేకపోతే టాంగాలు. ఆ ఊళ్ళో బయటకు వెళ్ళి బ్రతకలేని వాళ్ళు, ఇళ్లూ, పొలాలు వున్న వాళ్ళూ, ముసలి వాళ్ళూ ఎక్కువ. అందరికీ తాయెత్తులుంటాయి. ఇప్పటికీ రాత్రి అయ్యిందంటే ఆ ఊళ్ళో ఏడుపులు, పరుగెత్తిన చప్పళ్లు వినిపిస్తాయట. సాయంత్రం ఆరు అయ్యిందంటే చాలు తలుపులు బిడాయించుకుని పడుకుంటారు. అయినా మీరా ఊరి వాళ్లేగా, మీకా విషయాలు తెలిసినట్టు లేవు" ఆ ప్రయాణీకుడు ఆవులిస్తూ అన్నాడు.



"చిన్నప్పుడే సిటీలో హాస్టల్‌లో చేర్పించారు. ఆ తర్వాత చదువంతా అక్కడే. ఎప్పుడో పదిహేనేళ్ల క్రిందట వెళ్ళినప్పుడు, అక్కడ పరిస్థితులు బాగాలేవని ఊరికెవరో చేతబడి చేశారని మా నాయనమ్మ అంటుండేది. నన్ను అక్కడ ఉండనివ్వలేదు కూడా. ఆ తర్వాత మా నాయనమ్మ చచ్చిపోయింది. అమ్మా, నాన్నగారు యాక్సిడెంట్‌లో పోయారు. దాయాదులు కోర్టుకెక్కారు. తీర్పు యివ్వడొచ్చింది. అయినా కోర్టు ఖర్చులకే బోల్డు డబ్బు ఖర్చు చేయాల్సి వచ్చింది. మా తల్లిదండ్రుల ఆస్తి కోసం, మా వాళ్ళ జ్ఞాపకం కోసం పోరాడాల్సి వచ్చింది" చెప్పాడు దివాకరం.

రైలు వేగం తగ్గుతోంది.

"మీ స్టేషన్ వచ్చినట్టుంది. జాగ్రత్త. ఓ పని చేయండి. ఈ రాత్రి స్టేషన్‌లోనే పడుకొని, పొద్దున్నే లేచి వెళ్ళండి" ఆ ప్రయాణీకుడు ఉచిత సలహా యిచ్చాడు.

"నాకటువంటి భయాలు, నమ్మకాలు లేవు



—విజయార్కె

అంటూ బ్యాగ్‌ను చేతిలోకి తీసుకున్నాడు.

రైలు పెద్దకేకతో ఆగింది. స్టేషన్‌లో లైటు వెలుగుతుంది. దివాకరం ఒక్కడే దిగాడు. స్టేషన్ మాస్టరే కాబోలు బ్లాంకెట్ కప్పకుని బయటకు వచ్చాడు. అతడే గంట కొట్టాడు. రైలు కదిలింది. వణుకుతూ ఆఫీసువైపు నడిచాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ"

స్టేషన్‌మాస్టర్ దివాకరాన్ని చూసి దయ్యాన్ని చూసినట్టు ఉలిక్కిపడ్డాడు

"ఊర్లోకి వెళ్ళాలంటే ఇప్పుడేమైనా టాంగాలు దొరుకుతాయా?"

స్టేషన్‌మాస్టర్ దివాకరాన్ని ఎగాదిగా చూసి, ఇప్పుడా? రేపు పదిగంటల వరకూ టాంగాలు రావు. అయినా ఇంత అర్ధరాత్రి వేళ ఇక్కడ దిగావేమిటి? ఊరికి కొత్తా? గొణిగినట్టు అన్నాడు స్టేషన్‌మాస్టర్.

మొత్తం వివరాలు పూసగుచ్చినట్టు చెప్పాడు.

"అయితే పురుషోత్తంగారి అబ్బాయివన్న మాట. పొలాలు ఎవరు కొంటున్నారు. ఊరికే వదిలివెళ్తున్నారు. సర్లే. ఓ పనిచెయ్యండి. పక్కనే నా క్వార్టర్‌లో పడుకొని రేపు ఉదయం వెళ్ళండి" చెప్పాడు ఎందుకైనా మంచిదని దివాకరం పాదాలవైపు చూస్తూ. (దయ్యాలకు పాదాలు వెనక్కి తిరిగి వుంటాయన్న నమ్మకంతో)

"లేదండీ. రేపు నేను సిటీలో వుండాలి. నడస్తూ వెళ్తాను. ఎంత ఓ అరగంటలో చేరిపోతాను" అన్నాడు.

"ఈ రాత్రా.... దారిలో స్మశానం వుంది. అంత మంచిదికాదు. హెచ్చరించాడు స్టేషన్ మాస్టర్.

"నాకు అలాంటి నమ్మకాలు లేవండీ... పోనీ ఈ రాత్రి మనిద్దరం పేకాడుతూ టైం పాస్ చేద్దామా? నిద్రకూడా రావడం లేదు. ప్రపోజ్ చేశాడు దివాకరం.

"నాకు పేకలో ఎన్ని ముక్కలుంటాయో కూడా తెలియదు" చెప్పాడు స్టేషన్‌మాస్టర్.

"అయితే నేను నడుచుకుంటూ వెళ్తాను" తన నిర్ణయం చెప్పి, బ్యాగ్‌లో నుంచి స్వెట్టర్ తీసి వేసుకున్నాడు. స్టేషన్ మాస్టర్ ఏదో చెప్పబోయాడు.

అప్పటికే దివాకరం నాలుగడుగులు ముందుకు వేశాడు. స్టేషన్‌మాస్టర్ ఏదో గొణుక్కుంటూ తన క్వార్టర్ వైపు నడిచాడు. క్వార్టర్‌లోకి వెళ్ళగానే తలుపు మూసుకుని ఆంజనేయ దండకం చదువుకోసాగాడు.

** ** **

దివాకరం నడుస్తున్నాడు. చేతులను ప్యాంటు జేబులో తోసి అటు యిటు చూస్తూ ముందుకు కదిలాడు. అతనికి నవ్వొచ్చింది. మనిషికెంత భయం. లేని ఊహలను గుర్తు చేసుకొని భయపడ్డం సహజమైపోయింది అనుకున్నాడు. అతని జేబులో ఎత్తుగా తగిలింది పేకముక్కల బాక్స్.

దివాకరంకు ఒకే ఒక వీక్‌నెస్ పేకాట. ఆఫీసు వదలగానే నరాసరి యింటికి వెళ్ళడు. ఫ్రెండ్స్ యింటికి వెళ్ళి పేకాటలో కూమంటాడు. శోభనం రోజు కూడా పేకాట పిచ్చిలో పడి అరగంట ఆలస్యంగా శోభనం గదిలోకి వెళ్ళాడు.

వెనక ఏదో గజ్జెల శబ్దం వినిపించింది. ఆలోచనల్లో నుండి బయటపడి ఒక్క క్షణం ఆగి చెవులు రిక్కించి విన్నాడు. వెనక ఎవరో నడుస్తున్న శబ్దం. చుట్టూ చూశాడు. చెట్లు, ఓ పక్కన స్మశానం.... పాడుబడిన సమాధులు. వాతావరణం భయంకరంగా వుంది. కింద కొన్ని ఎండుటాకులు. కాళ్ల కింద నలిగి అదోరకం శబ్దం చేస్తూ అక్కడి వాతావరణాన్ని భయానకంగా మారుస్తున్నాయి.

మొదటిసారిగా భయమేసింది దివాకరానికి.

అప్పటికే రెండు కిలోమీటర్లు వచ్చాడు. వెనక్కి కూడా వెళ్ళలేదు. ఎక్కడైనా తాండా లాంటిది తగిలితే, అక్కడ ఆశ్రయం పొందొచ్చు అనుకున్నాడు. అడుగుల వేగం పెంచాడు. వెనక ఎవరో తరుముతున్నట్టు అనిపిస్తుంది. దూరంగా ఓ పాడుబడిన యిల్లు, శిథిలావస్థలో వుంది. లాంతరు వెలుగు బయటకు పడుతుంది కిటికీలో నుంచి.



## బాల వ్యభిచారం

'ఆట పాటలే తమ ప్రపంచమని భావించి, లోక కుతంత్రాలు తెలియని అమాయకులైన బాలికలతో వ్యభిచారం' అనే ఇతి వృత్తంపై శ్రీమతి కమలాదాస్ అనే కవయిత్రి 1989లో అల్లిన కథ కేరళ దూరదర్శన్ బుల్లితెరపై ఎక్కించడం మహిళా సంఘాల్లో తీవ్ర అలజడిని రేపింది. ప్రస్తుత రోజుల్లో టీవీ అత్యంత శక్తివంతమైన ప్రసార సాధనమైనందున ఈ కథను ప్రముఖ డైరెక్టరు కె.పి.కుమరన్ ఎలాంటి అసభ్యకర దశ్యాలుగానీ, డైలాగులు గానీ లేకుండా తగు జాగ్రత్తలు వహించి చక్కని టెలీ ఫిల్మ్‌ను నిర్మించి, ఓ ఆదివారం సాయంత్రం కేరళ దూరదర్శన్ ద్వారా ప్రచారం చేయడం జరిగింది. 'రుక్మిణికి ఓ బొమ్మ' అనే టైటిల్‌తో వెలువడిన ఈ టెలీ ఫిల్మ్‌ను తిలకించిన ప్రజల నుంచి అసంఖ్యాకమైన ఉత్తరాలు అందాయి దూరదర్శన్‌కు.

కథ ఇతివృత్తం మామూలుదే అయినా దానిని తిలకించిన ప్రతి ఒక్కరి హృదయం ద్రవించక మానదు. పెంచుకున్న తండ్రి ఆదరణకు కరవైన రుక్మిణి అనే ఆ పసి బాలికను తల్లే స్వయాన ఓ వ్యభిచార గృహానికి అప్పజెప్పడం జరుగుతుంది. అక్కడ తనకంటే రెండేళ్ళు సీనియర్ అయిన సీత అనే మరో అమ్మాయితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఆ అమ్మాయి అబార్షన్ చేయించుకోవడంతో మృతి చెందుతుంది. దాంతో రుక్మిణి తీవ్ర మానసిక వ్యథకు లోనవుతుంది. ఈ తరుణంలో ఆమె వద్దకు మఫ్టీలో వచ్చిన పోలీసుతో తనను ఈ ఊబినుండి రక్షించమని వేడుకొంటుంది. అతను తొలుత చికాకు కనబర్చినా నాన్నా! అని సంబోధించడంతో చలించిపోయి ఆమెకు ఓ బొమ్మను బహూకరిస్తాడు. ఎంతటి కఠినాత్ములైనా కదిలించి వేయగల ఈ టెలీ ఫిల్మ్‌కు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'ప్రెసిడెంట్స్ మెడల్' లభించడమేకాక ఉత్తమ డైరెక్షన్‌కు, ఉత్తమ నటిగా రుక్మిణి పాత్రధారిణి అంజూకు లభ్యమయ్యాయి.

ఇదిలావుండగా ఈ టెలీ ఫిల్మ్‌ను తప్పక ప్రసారం చేయాలని కేరళ ఉమెన్స్ కమిషన్ విజ్ఞప్తి చేయడం సైతం జరిగింది. 42 సంవత్సరాల క్రితం తన కలంనుంచి జాలువారిన ఈ చిన్న కథ ఇంతటి సంచలనాన్ని రేపుతుందని ఊహించని శ్రీమతి కమలాదాస్ ఈ టెలీ ఫిల్మ్ ప్రసారం అనంతరం తలెత్తిన పరిణామాల పట్ల వ్యాకులత చెందారు. బొంబాయిలోని రెడ్‌లైట్ ఏరియాలను సందర్శించినప్పుడు తనను కదిలించి వేసిన ఓ సంఘటనకు రూపకల్పనే ఈ కథకు దారితీసిందని ఆమె పేర్కొన్నారు. ఈ టెలీ ఫిల్మ్‌ను చూసిన ఎవ్వరికైనా నిర్మలమైన మనస్సు కల్గిన చిన్నారులపై అటువంటి భావన కలగదు. ఇటువంటి సందేశాత్మక చిత్రాలను నిర్మించిన వారు అభినందనీయులనే చెప్పాలి.

'హమ్మయ్య అనుకుంటూ ఊపిరి పీల్చుకున్నాడు. లాంతరు వెలుగు వుందంటే ఎవరో వుండే ఉంటారు' అనుకున్నాడు. అటువైపు నడిచాడు.

మెల్లిగా తలుపు తట్టాడు. ఎదురుగా చిన్న టేబుల్-- రౌండ్ టేబుల్. ఓ వ్యక్తి కూచుని తదేకంగా ఒక్కడే పేకాట ఆడుకుంటున్నాడు. మధ్యలో లాంతరు. కాస్త ధైర్యం చేసి దగ్గాడు. ఆ వ్యక్తి తలెత్తి దివాకరంవైపు చూసి రమ్మనట్టు సైగ చేశాడు. దివాకరానికి కొద్దిగా ధైర్యం వచ్చింది. తనలాంటి మరో మనిషి కనిపించడం వల్ల.

ఊళ్ళోకి వెళ్ళాలి.... మధ్యలో ఏవో అడుగుల శబ్దం వినపించింది. ఈలోగా మీ యిల్లు కనిపించింది. అవును... మీరు ఒక్కరే ఉన్నారేమిటి? అడిగాడు.

"నా వాళ్ళు ఎవ్వరూ లేరు. రోజూ ఒక్కడ్నే కాలక్షేపం చేస్తాను" అన్నాడు. అతడి గొంతు అదో మాదిరిగా వుంది.

'అదేమిటి... ఈ పాడుబడిన యింట్లో?'

"పదేళ్లుగా ఇక్కడే వుంటున్నాను. నా కష్టార్జితంతో కట్టుకున్న ఇల్లు" చెప్పాడతను, బొంగురు పోయిన గొంతుతో.

"భయం వేయదా?" ఒక్కరే వుంటున్నారు.

"భయమా? నా కెందుకు?" అంటూ నవ్వి సరే... ఓ ఆట ఆడుదామా, అన్నాడు.

దివాకరానికి హుషారుగా వుంది. మంచి కంపెనీ దొరికినందుకు. పేకాట మొదలైంది.

మొదటి రెండు ఆటలు దివాకరం గెలిచాడు. తర్వాత వరుసగా ఎదుటివ్యక్తే 'షో' అనడం మొదలు పెట్టాడు. పట్టుదలగా ఆడుతున్నాడు దివాకరం.

"ఉదయమంతా ఏం చేస్తారు" ముక్కలు కలుపుతూ అడిగాడు దివాకరం.

"ఉదయం ఇక్కడుండను. రాత్రి మాత్రమే వుంటాను. చెప్పాడా వ్యక్తి!

"డ్యూటికీ వెళ్తారా?" ఎక్కడ? అడిగాడు.

ఆ వ్యక్తి సమాధానం చెప్పకుండా, ముక్కలు సరిచేసుకొని 'షో' అన్నాడు.

"మీరు చాల ఫాస్ట్.... నేనే ఫాస్ట్ అనుకున్నాను అన్నాడు దివాకరం మెచ్చుకోలుగా.

కోడి కూత వినిపించింది.

ఆ వ్యక్తి హడావిడిగా లేచాడు.

"ఇంకో ఆట ఆడుదాం... ఓటమితో వెళ్ళడానికి మనసొప్పటం లేదు. ఈసారి నేనే 'షో' చెబుతాను" దివాకరం అన్నాడు.

"లేదు... వెళ్ళాలి... టైమయింది. ఓ పని చేయండి. ఇవ్వాళ రాత్రికి రండి... అంటూ లేచి బాత్రూంలోకి వెళ్ళిపోయాడు.

దివాకరం పేకముక్కలు సర్ది, వళ్ళు విరుకొని లేవబోయి ఆగాడు. టేబుల్ మీద పదేళ్ల క్రితం పేపర్. లాంతరు వెలుగులో ఆ పేపర్‌లో వున్న ఫొటో చూసి షాకయ్యాడు. ఇందాక తనతో పేకాడిన వ్యక్తి ఫొటో. బాక్స్ కట్టి న్యూస్ వేశారు. మే 9, 1987.

ప్రాణాలు తీసిన పేకాట పిచ్చి

సిరామిక్స్ ఫ్యాక్టరీలో పనిచేసే లాజర్ అనే వ్యక్తి తన పేకాట వ్యసనంలో ప్రాణాలు పోగొట్టుకున్నాడు. తెల్లవార్లూ ఒక్కడే కూచుని పేకాడుతూ, నిద్రమత్తులో లాంతరుమీద పడిపోయాడు. ఇల్లు అంటుకుంది. ఇల్లు తగలబడిపోవడమే కాక, ఆ మంటలలో లాజర్ తొంభైశాతం కాలిపోయి, ఆస్పత్రిలో కన్నుమూశాడు. ఇతనికున్న పేకాట వ్యసనం వల్ల, అతని భార్య పిల్లలతో పుట్టింటికి వెళ్ళింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు"

అన్న వార్త అది.

ఒక్క క్షణం దివాకరానికి గుండె కొట్టుకోవడం మానేసింది. అంటే రాత్రి నుంచి ఇప్పటి వరకూ తనతో పేకాట ఆడింది లాజర్....ఉహూ కాదు... దయ్యం....

లాజర్ ఆత్మతో... ఇన్ని గంటలూ....

అది తలుచుకోగానే దివాకరానికి మొదటిసారిగా వెన్నులో చలివుట్టింది.

లోపల బాత్రంలో నుంచి నీళ్ళ ధార పెద్ద శబ్దంతో కిందపడుతూనే వుంది. లాంతరులో వత్తి అయిపోయి ఆరిపోయింది. గతంధా చీకటఖుంది. దివాకరం అలాగే కూచుండి పోయాడు, నిర్జీవంగా..!